క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



ముదిగొండ: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముదిగొండలోని పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారి మహేష్‌బాబు శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులను ఆయన పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, ఫ్యాన్‌లు లేక ఇబ్బందులుంటే పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎధర్‌స్వామి, ఏఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

9 నుంచి క్రీడా పోటీలు

చింతకాని: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా మండల పరిధిలోని రామకృష్ణాపురం సెయింట్ థెరిస్సా హైస్కూల్‌లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఈ నెల 9 నుంచి రెండు రోజుల పాటు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్టు ఎంఈఓ సలాది రామారావు అన్నారు. ఈ మేరకు మండల వనరుల కేంద్రంలో శనివారం క్రీడా పోటీలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. 9న అండర్ 14, 17 విభాగాల్లో బాలికలకు, 10న అండర్ 14, 17 విభాగాల్లో బాలురకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్లు భాగ్య, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, పీఈటీలు రవి, గోపి, శ్రీ ఆదర్శ హైస్కూల్ ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేత్రదాన కుటుంబానికి ప్రశంసాపత్రం



మధిర: ఇటీవల మృతి చెందిన ఎర్రా సుబ్బమ్మ నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి అందజేయగా వారి కుటుంబానికి శనివారం ఖమ్మం నేత్రనిధి బాధ్యులు మాధవరపు నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపిక, బ్యానర్‌ను అందజేశారు. కార్నియాలోపం ఉన్న అంధులకు ఉపయోగపడే విధంగా నేత్రాలను దానం చేసిన సుబ్బమ్మ కుటుంబ సభ్యులను అభినందించారు. పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పండరీ బాబు, పశువైద్యాధికారిణి ఎస్.ఉమాకుమారి, కుటుంబ సభ్యులు రామారావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

రేపు ఐద్వా డివిజన్ మహాసభ



మాట్లాడుతున్న రమణ

వైరా: ఈనెల 6న మండలంలోని రెబ్బవరంలో నిర్వహించే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా డివిజన్ మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు మేరుగు రమణ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో నిర్వహించిన ఐద్వా వైరా పట్టణ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం , సౌభ్రాతృత్వం కోసం ఐద్వా నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కంసాని మల్లికాంబ, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, మేరుగు రమణ, బండి పద్మ, చింతనిప్పు చలపతిరావు, రజిత, బొంతు సమత, సులోచన, విజయ, బత్తుల ప్రమీల, కళావతి, అమృతమ్మ, కృష్ణకుమారి ఉన్నారు.

పరామర్శ..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలను శనివారం కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, నాయకులు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న వెంకట్

ఏన్కూరు: మండల పరిధిలోని హిమాంనగర్‌కు చెందిన గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాణోతు బాలాజీ, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమల కుటుంబాన్ని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పరామర్శించారు.నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, లెనిన్, తిరుమలరావు, వేణు ఉన్నారు.

తల్లాడ: తల్లాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వేమిశెట్టి నాగన్నను రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ పరామర్శించారు. ఆయన స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. నాయకులు కేతేపల్లి భాస్కర్‌రావు, కటికి కిరణ్, వేమిశెట్టి రమ, వెంకటేశ్వర్‌రావు, వెంకటకృష్ణ ఉన్నారు.

భయం భయంగా ప్రయాణం

ప్రమాదకరంగా కల్వర్టులు
- కూలిన రక్షణ గోడలు
- మరమ్మతులను పట్టించుకోని అధికారులు
- వాహనదారుల్లో ఆందోళన



రెబ్బవరం - ఖానాపురం కాల్వపై ఉన్న కల్వర్టు

వైరారూరల్: మండలపరిధిలోని పలు గ్రామాలకు వెళ్లేందుకు వైరా రిజర్వాయర్ కుడి, ఎడమ కాల్వల కల్వర్టులు ప్రధాన మార్గాలుగా ఉన్నాయి. ఇలాంటి కల్వర్టుల వద్ద రక్షణ గోడలు(సైడువాల్స్‌లు) విరిగి ప్రమాదభరితంగా మారడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఖానాపురం వెళ్లే మార్గంలో కుడి కాల్వ మీద ఉన్న కల్వర్టుకు ఒక వైపు పూర్తిగా రక్షణ గోడలు విరిగిపోవడంతోపాటు కల్వర్టుపై పిచ్చిమొక్కలు మొలిచి విరిగిన గోడలు కనబడకుండా ఉండడంతో ఈ ప్రదేశంలో ఏ ఘటనలు జరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

ఏపీకి వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం

మండలంలోని ఖానాపురం, రెబ్బవరం గ్రామాలతో ఏపీలో ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలంలోని నెమలి, కొణిజర్ల, ఊటుకూరు తదితర గ్రామాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గంగా ఉంది. దీంతో ఇటుగా నిత్యం ద్విచక్రవాహనాలు, ఆటోలు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఇదే క్రమంలో తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఏపీలోని నెమలిలో ప్రతిష్టాత్మక దేవస్థానం ఉన్న నేపథ్యాన అక్కడ జరిగే పలు జాతరలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలకు మండల వాసులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఏళ్ల తరబడి ఆనవాయితీగా మారింది. నెమలిలోని దేవస్థానానికి వెళ్లేందుకు మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఈ మార్గం గుండానే ప్రయాణాలు సాగిస్తున్న నేపథ్యాన ప్రమాదకరంగా మారింది. అంతేకాకుండా ఈ కల్వర్టుకు అడుగుల దూరం వ్యవధిలోనే సూచికబోర్డు లేని భారీ మలుపు ఉండగా రాత్రి వేళలో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడని పరిస్థితి నెలకొని పెను ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న సంబంధిత శాఖ అధికారులు ఈ కల్వర్టు మరమ్మతులు చేయకుండా కాలయాపన చేస్తున్నారు.



కల్వర్టుపై ఒక వైపు కుంగిన రోడ్డు



విరిగిన రక్షణ గోడలు

నామమాత్రపు మరమ్మతులు..

మూడేళ్ల క్రితం గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి కొండకొడిమ గుట్ట నుంచి మట్టిని తొలుకోవడానికి సంబంధిత శాఖ అధికారులు అనుమతి కల్పించారు. దీంతో వందల సంఖ్యలో టిప్పర్లు రాకపోకలు సాగించడంతో కల్వర్టు ముందు భాగం, రోడ్డు ధ్వంసమైంది. దీంతో అధికారులు నామమాత్రపు మరమ్మతులు చేయించి చేతులు దులుపుకున్నారు. అలాగే కల్వర్టుపై తక్కువ వెడల్పు రోడ్డు ఉండడంతో భారీ వాహనాలు రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా మారింది. అలాగే కల్వర్టుకు ఇరువైపులా రక్షణ గోడ, రీలింగ్ విరిగి ఉండడంతో ఎప్పుడు ప్రమాదాలు జరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. కల్వర్టుపై పలు లోడులతో పెద్ద పెద్ద వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యాన భారీ ప్రమాదాలు జరగకముందే సంబంధిత శాఖ అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి



రెబ్బవరం-ఖానాపురం గ్రామాల మధ్యలో రిజర్వాయర్ కుడి కాలువకు అనుసంధానంగా ఉన్న కల్వర్టుకు ఇరువైపులా రక్షణ గోడలు విరిగాయి. దీంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఏళ్ల తరబడి కల్వర్టు అత్యంత ప్రమాదకరంగా ఉన్న నేపథ్యాన అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

– షేక్ లాల్ మహ్మద్, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు

నిత్యం భయపడుతున్నాం..



నిత్యం ఇటుగా వందల సంఖ్యలో ఆటోలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఖానాపురం సమీపంలోని రిజర్వాయర్ కుడి కాలువ మీద కల్వర్టు అత్యంత ప్రమాదకరంగా ఉండడంతో ఏ సమయంలో ప్రమాదాలు జరుగుతాయో తెలియని పరిస్థితి. ప్రమాదాలు జరగకముందే అధికారులు చొరవ తీసుకోవాలి.

– కారుమంచి అశోక్, గన్నవరం

స్థానిక సమరంలో సత్తా చాటాలి

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటాలని నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలను, అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సూచించారు. శనివారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లు అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ మండలంలో కాంగ్రెస్ నాయకులు విడివిడిగా సమావేశం ఏర్పాటు చేసుకుని జెడ్పీటీసీ అభ్యర్థిగా ముగ్గురు పేర్లు సూచించాలన్నారు. ప్రతీ గ్రామంలో బూత్ కమిటీలను సమన్వయం చేసుకుని ఎన్నికలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకటనర్సిరెడ్డి, వెంకటేశ్వరరావు, దానియేలు, రాజశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి



ఆందోళన చేస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: స్థానికులకు ఉద్యోగాల కల్పించాలని మండలం రేజర్ల గ్రామ పరిధిలోని సుశీ ప్రైవేట్ సింగరేణి క్యాంప్ వద్ద శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, కార్యకర్తలతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సుశీ క్యాంపులో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా జార్ఖండ్, బీహార్, ఇతర రాష్ట్రాల వారికి ఉద్యోగాలిస్తూ స్థానికులకు, భూమి కోల్పోయిన వారికి, ఎఫెక్ట్ గ్రామాల వారికి ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో పెద్ద ఎత్తున వినతులు రావడంతో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వారంలో ఉద్యోగం చేస్తున్న ఇతర రాష్ట్రాల వారిని తక్షణమే పంపించాలని లేనిపక్షంలో, క్యాంప్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుస్సా వెంకటేశ్వర్లు, ఖలీల్, షరీఫ్, కరుణతేజ, అలవాల కరుణాకర్, సాయి శ్రీనివాస్, తెలగారపు అప్పారావు, పక్రుద్దీన్, కొండలు, బలుసుపాటి అప్పారావు, నారాయణవరపు రామకృష్ణ, నాంచారయ్య, వెంకటేశ్వరరావు, మారగాని చెన్నారావు, గాంధీ, రాఘవులు, మురళి, నాగరాజు, చిటికెల గోపిరాజు, దేవల రవి, సత్తిబాబు, రాము, తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ఫెన్సింగ్ పనులు ప్రారంభం



ఫెన్సింగ్ పనులు ప్రారంభిస్తున్న తహసీల్దార్

కల్లూరు: కల్లూరు గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలో శనివారం సోలార్ ఫెన్సింగ్ నిర్మాణ పనులను తహసీల్దార్ పులి సాంబశివుడు ప్రారంభించారు. పాఠశాలకు కోతుల బెడద తీవ్రంగా ఉండడంతో పలు మార్లు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాక పోవడంతో పేరెంట్స్ కమిటీ రూ.2 లక్షలు విరాళాల రూపంలో సేకరించగా మిగిలిన ఖర్చు దాతల సహాయంతో పూర్తి చేయనున్నట్లు కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కనకదుర్గ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు కొలికపోగు శ్రీనివాసరావు, కార్యదర్శి పరిగడపు బాబురావు, జంగం జయరాజు, ఖమ్మంపాటి ప్రకాష్, మర్సకట్ల కిషోర్, మేరుగు శ్రీనివాసరావు, బెంజి జయదీప్, కిరణ్, నరేష్, లాలు, నరసింహారావు, నీర్మల, నగేష్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఎస్సై రామారావు

వైరారూరల్: మండలంలోని విప్పలమడక గ్రామంలో గల శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని పల్లెల్లో నిఘా నేత్రాలు ఏర్పాటుపై అందరూ దృష్టి సారించాలని సూచించారు. ట్రైయినీ ఎస్సై వెంపటి పవన కుమార్, పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాపయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కొణిజర్ల: దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని చిన్నగోపతిలో వాస్విక్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రామ సలహాదారుడు, సామాజిక కార్యకర్త దునుకు వేలాద్రి ఆధ్వర్యంలో విజేతలకు బుర్రి శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ అధ్యక్షుడు నీరుకొండ నరేష్, ఉపాధ్యక్షుడు నూకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయండి

వైరా: ఖమ్మం స్వర్ణ భారతి కమ్మ వారి కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించే పామాయిల్ రైతుల సదస్సులో రైతులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పామాయిల్ రైతు సంఘం నాయకులు కె.పుల్లయ్య, బొంతు రాంబాబు, చలకాని వెంకట్రావు, చింతనిప్పు చలపతిరావులు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వైరాలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రైతు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎక్సైజ్ ఎస్సైకి సన్మానం

కొణిజర్ల: మండలంలోని బోడియా తండాకు చెందిన బాణోత్ రమేష్ గ్రూప్–2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్సైగా ఎంపిక కావడంతో శనివారం వైరా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ రమేష్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినతి..

తల్లాడ: తల్లాడ మేజర్ పంచాయతీలో బీసీలు అధికంగా ఉన్న సామాజిక వర్గానికే కాంగ్రెస్ మద్దతు ఉండాలని వడ్డెర సంఘం నాయకులు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు మట్టా దయానంద్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. వలస వచ్చి తల్లాడలో స్థిరపడిన వారికి కాకుండా స్థానికంగా ఉన్న వారికే మద్దతివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా ఆంజనేయులు, ఏడుకొండలు, కృష్ణయ్య, లక్ష్మయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం



కారేపల్లి: మాట్లాడుతున్న వీరభద్రం



ఎర్రుపాలెం: మాట్లాడుతున్న వీరయ్య

కారేపల్లి: స్థానిక సంస్థల ఎన్నికలకు మండలంలో అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులను నిలబెట్టటానికి సిద్ధంగా ఉందని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పేర్కొన్నారు. శనివారం కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో సీపీఎం సింగరేణి మండలకమిటీ సమావేశం ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పోరాటాల్లో సీపీఎం ముందుంటుందన్నారు. జిల్లా కమిటీ సభ్యులు కె.నాగేశ్వరరావు, మండల కార్యదర్శి నరేందర్, రామారావు, బన్సిలాల్, ఉమావతి, ఉపేందర్, మురళి, రవిబాబు, కొండయ్య, సీతారాములు, రామచంద్రయ్య, రాంజీ, కృష్ణయ్య పాల్గొన్నారు.

కలిసొచ్చే పార్టీలతో పొత్తుకు సిద్ధం

ఎర్రుపాలెం: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మినహా తమతో కలిసొచ్చే అన్ని పార్టీలతో పొత్తులకు, సర్దుబాట్లకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీపీఎం జిల్లా కమిటీ కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు దూదిగం బసవయ్య, దేవరకొండ రామకృష్ణ, దివ్వెల వీరాంజనేయులు, సగ్గుర్తి వెంకటకృష్ణ, ఆకుల రవి, కోటి సుబ్బారెడ్డి, పుల్లయ్య, శ్యామలరావు, తదితరులు ఉన్నారు.

ఏన్కూరు: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం కోరారు. మండల కేంద్రంలో మండల సమావేశం నిర్వహించారు. నాయకులు డి.నాగేశ్వరరావు, భూక్య రాములు, నర్సింహారావు, రామచంద్రరావు, వెంకటేశ్వర్లు, జానీ ఉన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న సంఘం నాయకులు

మధిర: వయోవృద్ధుల సమాఖ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు వయోవద్ధులను శనివారం సన్మానించారు. ఈ మేరకు ఇంటికే పరిమితమైన వృద్ధుల ఇళ్లకు వెళ్లి శాలువాతో సన్మానించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవరపు నాగేశ్వరరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. వృద్ధులకు అనేక హక్కులు ఉన్నాయని, వాటిని పొందేందుకు సంఘాలు అందుబాటులో ఉంటాయన్నారు. పారుపల్లి వెంకటేశ్వరరావు, అబ్రహం, రామబ్రహ్మాచారి, ఎంద్రపల్లి పద్మావతి, లక్ష్మీపతిరావు ఉన్నారు.

సైంటిస్ట్ అశ్విని, మోతీలాల్ విగ్రహాల ఆవిష్కరణ

కారేపల్లి: ఏడాది క్రితం వరద బీభత్సానికి కారుతో సహా వాగులో కొట్టుకపోయిన గంగారంతండాకు చెందిన అగ్రికల్చరల్ సైంటిస్ట్ అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ మృతి చెందిన సంగతి తెలిసిందే. వారి జ్ఞాపకార్థం గ్రామస్తుల సహకారంతో అశ్విని సోదరుడు అశోక్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఆదివారం విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి..



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కల్లూరు: పెండింగ్‌లో ఉన్న పంచాయతీ, మున్సిపల్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలంటూ శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్‌ను కలిసి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు మాట్లాడుతూ... ఐదునెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించకపోతే వారి కుటుంబ పోషణ ఎలా జరుగుతుందన్నారు. మండలంలోని తొమ్మిది పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లు లేనందున బడ్జెట్ రిలీజయినా ఇంతవరకు కార్మికులకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదే లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు వేము రాంబాబు, దామాల దయాకర్, మాగంటి రాజశేఖర్, జానుపాటి మల్లేష్, బానోత్ రమేష్, ఊడల కృష్ణమూర్తి, ఎస్‌కే వజీర్‌మియా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు జిరాక్స్ మిషన్ వితరణ



మిషన్ అందజేస్తున్న క్లబ్ సభ్యులు

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్నారుగూడెం పంచాయతీ నిమ్మగూడెం ప్రభుత్వ పాఠశాలకు మినీ జిరాక్స్ మిషన్ వితరణగా అందజేశారు. దొబ్బల శ్రీనువాసరావు కుమారుడు అరవింద్ జన్మదినం సందర్భంగా మిషన్ అందజేశారు. లయన్స్‌క్లబ్ కార్యదర్శి నంబూరి కనకదుర్గ ప్రసాద్, దారా శ్రీనువాసరావు, వెంకట్‌రెడ్డి, వెంటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నివాళి..

చింతకాని: మండలపరిధిలోని మత్కేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన నర్సింశెట్టి రంగమ్మ కుటుంబసభ్యుల్ని శనివారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ మల్లు నందిని పరామర్శించారు. ఈ సందర్భంగా రంగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ పర్సగాని తిరుపతిరావు, మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, బండెల నాగార్జున్, గోవిందరావు, నన్నక శ్రీనివాసరావు, కిలారు మనోహర్‌బాబు, కోటేశ్వరరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గమ్మ శోభాయాత్ర

దేవీశరన్నవరాత్రులు సందర్భంగా మండపాలు, ఆలయాల్లో పూజలందుకున్న అమ్మవారి విగ్రహాలకు శనివారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం డప్పుచప్పుళ్లు, కోలాటాలతో ఊరేగించి చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



వైరా: శోభాయాత్రలో చిన్నారుల సందడి



చింతకాని: మత్కేపల్లిలో..



పెనుబల్లిలో..



కొణిజర్లలో..

ముగిసిన బతుకమ్మ ఉత్సవాలు

దసర పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు కోలాట నృత్యాలు, ఆట, పాటలతో శనివారం ముగించారు. ఈ సందర్భంగా రంగురంగు పూలతో బతుకమ్మలను తయారు చేసి సందడి చేశారు. అనంతరం నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



వైరా: బతుకమ్మలతో మహిళలు



సత్తుపల్లిరూరల్: బుగ్గపాడులో..



కల్లూరురూరల్: నారాయణపురంలో..



తల్లాడ: వేడుకల్లో ముస్లిం కుటుంబ సభ్యులు